# కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, మచిలీపట్నం

ఎ.డి.యమ్./షేరు ధనము/2026-27 తేది.16.05.2026

## ముఖ్యమైన సర్క్యులర్

విషయము : కర్షకమిత్ర ఋణ పథకములో ఎకరమునకు గరిష్ట ఋణ అర్హత మరియు బ్యాంకు / పిఎసియస్‌ల ద్వారా మంజూరు చేయబడుచున్న పలు ఋణముల పై వసూలు చేయవలసిన షేరు ధనములో చేయబడిన మార్పులు తెలియజేయుట – గురించి.

సూచిక : బ్యాంకు పర్సన్స్ కమిటీ వారి తీర్మానము నెం.13, తేది.01.05.2026.

తేది.01.05.2026 జరిగిన బ్యాంకు పర్సన్స్ కమిటీ సమావేశము నందు కర్షకమిత్ర ఋణ పథకము యొక్క ప్రగతిని పరిశీలించి సదరు పథకమునకు సంబంధించి ఎకరమునకు గరిష్ట ఋణ అర్హతను పెంపుదల చేయుచూ తీర్మానించియున్నారు.

| వ. నెం. | ఋణ పథకము పేరు | వివరము | ప్రస్తుతము అమలులో వున్నది | **16.05.2026** నుండి అమలు చేయవలసినది |
|---|---|---|---|---|
| 1 | కర్షకమిత్ర | ఎకరమునకు మంజూరు చేయదగు ఋణము | రూ.06.00 లక్షలు (SRA విలువకు లోబడి) | రూ.08.00 లక్షలు (SRA విలువకు లోబడి) |

మరియు 31.03.2026 నాటి CRARకు సంబంధించి సమీక్ష జరిపిన నేపథ్యంలో బ్యాంకు యొక్క CRAR గణనీయంగా తగ్గినట్లు గమనించబడినది. ఇందుకు ప్రధాన కారణం బ్యాంకు / పిఎసియస్‌లచే మంజూరు చేయబడుచున్న ఋణములపై సరిపడ షేరు ధనము వసూలు చేయకపోవడం అని గ్రహించబడినది. కావున, పలు ఋణములకు సంబంధించి ఈ క్రింది తెలియజేయబడిన మార్పులతో షేరు ధనము వసూలు చేయవలసినదిగా తీర్మానించియున్నారు.

| వ. నెం. | పథకము పేరు | ప్రస్తుతము అమలులో ఉన్నది | 16.05.2026 నుండి వసూలు చేయవలసినది |
|---|---|---|---|
| 1 | దీర్ఘకాలిక ఋణములు | 5.00% | 5.00% |
| 2 | కర్షకమిత్ర | 4.00% | 5.00% |
| 3 | రైతునేస్తం | 4.00% | 5.00% |
| 4 | గృహ నిర్మాణము / తనఖా /మరమత్తులు | 4.00% | 5.00% |
| 5 | వ్యక్తిగత ఋణములు | 4.00% | 5.00% |
| 6 | ఉన్నత విద్యా ఋణములు | 4.00% | 5.00% |
| 7 | వ్యాపారస్తులకు క్యాష్ క్రెడిట్ | 4.00% | 5.00% |
| 8 | సహకార గృహమిత్ర | 4.00% | 5.00% |
| 9 | వాహన కొనుగోలు ఋణములు | 4.00% | 5.00% |
| 10 | నివేశన స్థలములపై వ్యక్తిగత ఋణములు | 4.00% | 5.00% |

✡ ***ఋణముల పై వసూలు చేయవలసిన షేరు ధనములో గరిష్ట పరిమితులు తొలగించబడినవి.***

కావున, క్రొత్తగా మంజూరు చేయబడు మరియు రెన్యువల్ చేయబడు ఋణములకు సంబంధించి పైన తెలియజేయబడిన మార్పులను గమనించి ఋణములు మంజూరు చేయవలసినదిగా పిఎసియస్‌ల కార్యదర్శులకు, బ్రాంచి హెడ్స్ మరియు సూపర్‌వైజర్లకు తెలియజేయడమైనది.

ముఖ్య కార్యనిర్వహణాధికారి

టు
అన్ని పిఎసియస్‌ల సి.ఇ.ఓలకు
అందరు బ్రాంచి మేనేజర్లకు / సూపర్‌వైజర్లకు / డిసిపిసిలకు
నకలు :
,, అందరు ఎ.జి.యంలు / డి.జి.యంలు / జి.యంలకు.
అందరు కంకరెంట్ / స్టాట్యూటరీ అడిటర్లకు
డిసిఏఓ, కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల వారికి.

Scanned with OKEN Scanner